# దేవాలయములో ముఖ్యమైన భాగములు - మూర్తులు - అర్చక ధర్మాలు

దేవాలయములు నిర్మించేటప్పుడు, వాటికి సంబంధించి ముఖ్యంగా నిర్మించవల్సిన భాగములు ఇవి అని మా తాతగారు కాశీభట్ల వీర రాఘవయ్య గారు చెప్పారు.

- గర్భాలయము
- అంతరాలయము
- ముఖ మండపము
- ఆలయ విమానం
- విమాన కలశము
- ధ్వజ స్తంభం
- ఆలయ ప్రాకారం
- గాలి గోపురం
- కళ్యాణ మండపము
- ఉత్సవ సమయంలో స్వామి వారిని ఊరేగించే వాహనములు ఉంచుటకు వాహనశాల
- యజ్ఞ శాల
- ఆలయము లోపల బావి

ఇవి ముఖ్యమైనవి ఎందుకు అంటారు అంటే, ఆయన చాల మంచి వివరణ ఇచ్చారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శిఖరం = స్వామి వారి శిరస్సు
గర్భాలయం = స్వామి వారి కంఠం
మంటపము = స్వామి వారి ఉదరం
ప్రాకారం = స్వామి వారి మోకాళ్ళు, పిక్కలు
గోపురము = స్వామి వారి పాదములు
ధ్వజము = స్వామి వారి జీవ స్థానము అని, అందుకు ఇవి అత్యంత ముఖ్యమయినవిగా పరిగణించాలి అని ఆయన చెప్పారు.

## మూర్తులు

ఇక మూర్తుల విషయానికి వస్తే, ప్రతిష్ఠించబడిన శిలావిగ్రహములకు "ధ్రువ మూర్తులు" అని "మూల విరాట్టు" అని పేరు.

తామ్ర లోహంతో తయారు అయిన విగ్రహాలకు "కౌతుక మూర్తులు" అని పేరు. సమస్త పూజోపచారములు ఈ కౌతుక మూర్తులకి చేస్తారు.

తరువాత "ఉత్సవ విగ్రహాలు" చాల ముఖ్యమయినవి. ఈ ఉత్సవ విగ్రహాలకే ఆలయోత్సవాలు, గ్రామోత్సవాలు, కళ్యాణోత్సవాలు జరిపిస్తారు

"స్నపన మూర్తులు" - నిత్య నైమిత్తికాభిషేకములు ఈ మూర్తులకి చేస్తారు


PDF created with pdfFactory trial version www.pdffactory.com

# అర్చక ధర్మాలు

సరే ఇక అర్చనవృత్తులకి వస్తే - అర్చకులు ప్రాతఃకాలమున లేచి, కాలకృత్యాలు నెరవేర్చుకుని , స్నానమాచరించి, పరిశుభ్రమయిన వస్త్రాలు ధరించి, బొట్టు ధరించి, దేవాలయానికి వెళ్ళి అక్కడి మాలిన్య ద్రవ్యాలు బయట పారబోసి, తీర్థ పాత్రలు శుద్ధి చేసి, తీర్థము తయారు చేసి స్వామి వారికి దీపారధన చేసి, తులసి, పుష్పములు మొదలయిన పూజా ద్రవ్యాలతో స్వామి వారికి అర్చన చెయ్యాలి అని తాతగారు చెప్పారు.

తరువాత స్వామి వారికి అన్నము, పెరుగు, నెయ్యి నివేదన చేసి , సాయంసమయమునందు స్వామి వారికి దీపారాధన చేసి అవసర నివేదన సమర్పిస్తారు అని - ఇవి అర్చకుని ప్రధాన ధర్మాలు అని చెప్పారు.

**Keywords: Alayamulu, dEvatA mUrtulu, archaka dharmAlu, snapana mUrtulu, mUla virATTu, kautuka mUrtulu, utsava vigrahamulu, utsava vigrahAlu**



PDF created with pdfFactory trial version www.pdffactory.com